క్లుప్తంగా

స్కూల్ యూనిఫామ్స్ తయారీ పూర్తి



డిచ్‌పల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్‌ను సకాలంలో తయారీ చేసినట్లు డీఆర్‌డీవో సాయాగౌడ్ తెలిపారు. వాటిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని వీవోలను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని కమలాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంకు యూనిఫామ్స్ అందజేశారు. డీఆర్‌డీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం యూనిఫామ్స్ కుట్టే పనిని స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు అప్పగించిందన్నారు. డీఆర్‌డీవో ఆధ్వర్యంలో వీవోలు తమకిచ్చిన లక్ష్యం మేరకు మండలంలోని నడిపల్లి, రాంపూర్, ధర్మారం(బి) గ్రామాల్లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి కుట్టు కేంద్రాల్లో సకాలంలో యూనిఫామ్స్ కుట్టి అందజేయడం సంతోషంగా ఉందన్నారు. డీపీఎం నీలిమ, ఏపీఎం రజిత, ఐకేపీ సీసీ లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మృగశిర కార్తె వేడుకలు



సిరికొండ: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో మృగశిర కార్తె వేడుకలను ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మృగశిర కార్తె రోజున చేపలు తినాలని ఆనవాయితీ ఉండటంతో ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేశారు. అలాగే రైతులు తమ పంట పొలాల్లో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు.

ఉత్తీర్ణుల జాబితా ప్రదర్శన

ధర్పల్లి: ధర్పల్లిలోని ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికిగాను ఆరో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన వారి జాబితాను పాఠశాల నోటీసు బోర్డుపై ఉంచినట్లు ప్రిన్సిపాల్ రాజేంద్ర సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాలో పేర్లు ఉన్న విద్యార్థులందరూ సోమవారం తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాలలో హాజరు కావాలని ప్రిన్సిపల్ సూచించారు.

జిమ్ నిర్వాహకులకు కౌన్సెలింగ్



ఖలీల్‌వాడి: నగరంలోని జిమ్ నిర్వాహకులు, ఓనర్లకు శుక్రవారం టౌన్ సీఐ కార్యాలయంలో ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ నరహరి కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. ప్రతి నిర్వాహకుడు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. జిమ్‌కు వచ్చేవారు గ్యాంగులు ఏర్పాటు చేయవద్దన్నారు. గ్యాంగులను జిమ్‌లోకి అనుమతి ఇవ్వవద్దన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, మాదకద్రవ్యాల సమాచారం ఉన్నట్టయితే పోలీసులకు తెలపాలన్నారు. ఎస్సైలు రామ్, ప్రవీణ్ కుమార్, సంజీవ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత



ఖలీల్‌వాడి: నగరంలోని పలువురు గతంలో ఫోన్లు పోగొట్టుకోగా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ పోయిన బాధితుడికి శనివారం పోగొట్టుకున్న ఫోన్‌ను అందజేసినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. ఎస్సై మాట్లాడతూ.. ఫోన్లు పోయిన బాధితులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి వాటి వివరాలను పోలీస్‌స్టేషన్‌లో అందించిన లేదా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సెల్‌ఫోన్ లభించే అవకాశాలు ఉంటాయన్నారు. పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

పూడికతీత పనులు వేగవంతం చేయాలి

- నగర మేయర్ దండు నీతూకిరణ్
- మున్సిపల్‌లో అధికారులతో సమీక్ష



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ నీతూకిరణ్, పాల్గొన్న అధికారులు

నిజామాబాద్‌నాగారం: వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు నాలాల పూడికతీత పనులు వేగవంతం చేయాలని మేయర్ దండు నీతూకిరణ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలోగల మేయర్ చాంబర్‌లో శుక్రవారం కమిషనర్ మకరంద్‌తోపాటు రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ అధికారులు, సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ.. వర్షాలు అధికంగా కురిస్తే వర్షపు నీరు లోతట్టు ప్రాంతాలలో చేరకుండా నీటిని మళ్లించుటకు తాత్కాలిక నాళాలు ఏర్పాటుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. నగర శివారు ప్రాంతాలలో వీధిదీపాలు (ఎల్ఈడీ)లైట్స్ ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో లైట్స్ 24గంటలు వెలుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటి నిర్వహణ సక్రమంగా చూడాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయించాలన్నారు. ఎన్నికలకు ముందు ప్రారంభించిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. హరిత హారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. కుళాయి కనెక్షన్ల సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ జిమ్స్ అన్ని వాడుకలో ఉండేవిధంగా చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించి ప్రమాదం జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో చెత్త నిర్వహణ ఆశించిన మేరకు జరగటం లేదని పురోగతి సాధించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున నాళాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల నివారణాలకు తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. డంపింగ్ యార్డ్‌లో చేపడుతున్న బయో మైనింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. నగరంలో చాలా ప్రాంతాలలో అనుమతి లేకుండా తాత్కాలిక నిర్మాణాలు జరుగుతున్నాయని వ్యాపారాలు నిర్వహిస్తున్నారని వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి గురించి చర్చించారు. అడిషనల్ కమిషనర్ శంకర్, ఆఫీస్ మేనేజర్ రెవెన్యూ అధికారి నరేందర్, టౌన్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ, డిప్యూటీ ఇంజినీర్లు ఆనంద్ సాగర్, ముస్తాక్ అహ్మద్, ఎంహెచ్‌వో సాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కుల జనగణన నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దండి వెంకట్

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే కుల జనగణన నిర్వహించాలని, అనంతరం బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పేర్కొన్నారు. నగరంలో శుక్రవారం బీఎల్ఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ కులాలకు ఐదు సంవత్సరాలకుగానూ రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయింపునకు ప్రణాళిక సిద్ధం చేయాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం విధివిధానాలు రూపొందించాలన్నారు. జూన్ 7నుంచి జూలై 4 దొడ్డి కొమురయ్య వర్ధంతి వరకు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ పోరాటానికి బీసీ సమాజం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యులు కేశవులు, న్యాయవాది బాస రాజేశ్వర్, జమాతే ఇస్లామిక్ హింద్ జిల్లా కన్వీనర్ హుస్సేన్, బీఎల్ఎఫ్ సభ్యులు మేత్రి రాజశేఖర్, సబ్బని లత, అశోక్ గౌడ్, శ్రీనివాస్, లత, సిద్దయ్య, ఓం శంకర్, నర్సింహులు, దండు జ్యోతి, సత్యనారాయణ, సుభాష్, శ్రీనివాస్, గీతాంజలి పాల్గొన్నారు.

తహసీల్దార్, డీటీలను పాత స్థానాలకు బదిలీ చేయాలి



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ట్రెసా ప్రతినిధులు

సుభాష్‌నగర్: ఎన్నికల దృష్ట్యా బదిలీ చేసిన తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లను తిరిగి పాత స్థానాలకు బదిలీ చేయాలని ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి కోరారు. ఈమేరకు శుక్రవారం వారు హైదరాబాద్‌లో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అలాగే వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని, వీఆర్ఓలను తిరిగి రెవెన్యూశాఖకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే తహసీల్దార్లను వారి పూర్వపు జిల్లాలు, స్థానాలకు బదిలీ చేసే ఆనవాయితీ ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. వీఆర్ఏల కారుణ్య నియామకాలు, సొంత జిల్లాలకు బదిలీ, వారి కోరిక మేరకు రెవెన్యూశాఖకు బదిలీ, మిగిలిన వారిని రెవెన్యూశాఖకు కేటాయింపు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాగా ఎన్నికలు పూర్తయిన సందర్భంగా బదిలీ అయిన తహసీల్దార్ల బదిలీపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, వీఆర్ఏ, వీఆర్ఏల సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని మంత్రి హామీనిచ్చారని తెలిపారు. ట్రెసా బృందంతోపాటు ట్రెసా జిల్లా అధ్యక్షుడు రమణ్‌రెడ్డి, వేణు గౌడ్, వీఆర్ఏ, వీఆర్‌వో అసోసియేషన్ అధ్యక్షుడు గోల్కొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంపదను కాపాడాలి



మాట్లాడుతున్న రుద్రూర్ సీఐ జేఎస్ రెడ్డి

వర్ని: పోలీసు, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి అటవీ సంపద కబ్జా కాకుండా కాపాడాలని రుద్రూర్ సీఐ జేఎస్ రెడ్డి అన్నారు. శుక్రవారం వర్ని మండల కేంద్రంలోని అటవీ కార్యాలయంలో పోలీసు అటవీశాఖ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అటవీ భూమి కబ్జా కాకుండా పోలీసులు, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సంపదను కాపాడాలని సూచించారు. అధికారులపై ఎవరైనా జులూమ్ చేసి దౌర్జన్యానికి పాల్పడితే వారిపై కేసులు నమోదు చేస్తామని, ఈ విషయాలపై అటవీ ప్రాంతంలో ఉన్న రైతులు, ప్రజలకు తెలియజేయాలని సూచించారు. వర్ని అటవీ పరిధిలోని మోస్రా, చందూర్, వర్ని మండలాల్లో అటవీ భూమి కబ్జాకు పాల్పడుతున్న 20 మందిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. వర్ని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బాబు, సెక్షన్ ఆఫీసర్లు కుద్బుద్దీన్, ప్రభాకర్, బాసిత్, చంద్ర ప్రకాష్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా మహిళా సమాఖ్య భవనం



వేల్పూర్: మండల కేంద్రంలో 20 ఏళ్ల కిందట నిర్మించిన మహిళా సమాఖ్య భవనం కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారింది. ఉపాధి హామీ, మహిళా సమాఖ్యకు కలిపి కొత్త భవనాన్ని ఐదారేళ్ల కిందట నిర్మించడంతో మహిళా సమాఖ్య వారు తమ కార్యాలయాన్ని అందులోకి మార్చుకున్నారు. దాంతో అప్పట్నుంచి పాత భవనం వృథాగా ఉంటోంది. అప్పట్లో మండల పరిషత్ కార్యాలయం వెనుక సుమారు రూ.30 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించారు. కొత్త భవనాన్ని నిర్మించిన తరువాత పాత భవనంలో మహిళలకు స్వయం సమృద్ధి పథకాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యాలయంగా వాడుకోవడం, లేదా నిరుద్యోగ మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పాలని భావించారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే విధంగా స్వయం సమృద్ధికి అవసరమైన పరిశ్రమ కేంద్రాన్ని నెలకొల్పాలని భావించారు. దీని కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న గత సంవత్సరం వేల్పూర్ క్రాస్‌రోడ్డు సమీపంలో ఉన్న స్పైస్‌పార్కులో పరిశ్రమ ఏర్పాటుకు ఆయన శంకుస్థాపన చేశారు. దీంతో మహిళా సమాఖ్యలో ఏర్పాటు అవుతుందనుకున్న స్వయం సమృద్ధి పరిశ్రమ స్పైస్‌పార్కు ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి సిద్ధం చేశారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడంతో స్పైస్‌పార్కులో ఏర్పాటవుతుందని భావించిన పరిశ్రమ ఆగిపోయింది. మండల పరిషత్ ఆఫీసు వెనుక వృథాగా ఉంటున్న మహిళా సమాఖ్య భవనంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం కూడా మరుగున పడింది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత మహిళా సమాఖ్య భవనంలో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని నిరుద్యోగ మహిళలు కోరుతున్నారు.

ఆధ్యాత్మికం

శ్రీ సూక్త సహిత శ్రీలక్ష్మి మహాయజ్ఞం ప్రారంభం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో శుక్రవారం శ్రీ సూక్త సహిత శ్రీలక్ష్మి మహాయజ్ఞం ప్రారంభమైంది. ఈసందర్భంగా ఉదయం యాగశాల ప్రవేశం, నవార్ణవ సహిత శ్రీ చక్ర మండప స్థాపన, ప్రత్యేక అర్చనలు, ఆవరణ దేవతా సహిత శ్రీ లక్ష్మీగణపతి విశేష యంత్ర, ఆరాధనలు, అభిషేకాలు, పండితుల ద్వారా అగ్నిప్రతిష్ఠ, సాయంత్రం స్థాపిత దేవతల హవనములు, శ్రీ సూక్త పారాయణం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ డాక్టర్ అరుణ్ కుమార్ శర్మ, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు లాభిశెట్టి శ్రీనివాస్, గజవాడ ఆగమయ్య, చిట్టిమిల్లి హరిప్రసాద్, గజవాడ నరేందర్, పవన్ కేడియా, ధర్మరాజు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నగరేశ్వరాలయంలో అన్నదానం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నగరేశ్వర ఆలయంలో శుక్రవారం ఇందూర్ అభివృద్ధి వైశ్య సంస్థ వైశాఖ మాసాన్ని పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నదానాన్ని స్వీకరించారని కమిటీ సభ్యులు తెలిపారు. నగరేశ్వర ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేదార్‌నాథ్‌ను దర్శించుకున్న కోల్పూర్ ఆశ్రమ కమిటీ సభ్యులు



నందిపేట్ (ఆర్మూర్): కోల్పూర్ గ్రామంలోని శ్రీ కేదారేశ్వర ఆశ్రమ కమిటీ సభ్యులు శుక్రవారం హిమాలయాలలోని కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. 75 రోజుల క్రితం ఆశ్రమం నుంచి ఆశ్రమం వ్యవస్థాపకులు చింత రమేష్ స్వామి ఆధ్వర్యంలో పలువురు పాదయాత్రగా 1900 కిలోమీటర్లు నడిచి మూడు రోజుల క్రితం బద్రీనాథ్‌కు చేరుకున్నారు. అక్కడి నుండి పాదయాత్రగా వెళ్లి కేదార్‌నాథ్‌ను శుక్రవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.

క్లినిక్‌ల తనిఖీ



నవీపేట: మండల కేంద్రంలోని ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లను వైద్య సిబ్బంది శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ఎంపీల లైసెన్స్‌లు, పడక గదుల అనుమతులు తదితర అంశాలను పరిశీలించారు. అనుమతులు లేకుండా వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సామ్రాట్, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్ రావ్, సూపర్‌వైజర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ డివిజన్‌లో గల ప్రయివేట్ పాఠశాలల బస్సులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వినియోగిస్తున్నారని, అలాంటి పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని టీఎస్‌పీఎస్ జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ నాయక్ డిమాండ్ చేశారు. పెర్కిట్‌లోని ఎంఈఐ కార్యాలయంలో టీఎస్‌పీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నింబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు.

రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు



సిర్నాపల్లిలో విత్తన దుకాణాలను తనిఖీ చేస్తున్న ఎస్సై మనోజ్



ధర్పల్లిలో..

ఇందల్వాయి: విత్తనాలు, ఎరువుల దుకాణాల యజమానులు రైతులను మోసం చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఇందల్వాయి ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. వర్షాకాలం పంటల సాగు మొదలవుతున్న నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఉన్న ఫర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయ అధికారులతో కలిసి ఎస్సై శుక్రవారం తనిఖీలు చేపట్టారు. లాభాపేక్షతో కూడిన నకిలీ మందులు, విత్తనాలు రైతులకు విక్రయించరాదని యజమానులకు సూచించారు. ప్రతీ కొనుగోలుపై రైతులు కచ్చితంగా రసీదులు పొంది భద్రపర్చుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరిగిన, సందేహం వచ్చిన తమకు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఏఈవోలు శ్రీహరి, ప్రకాష్ గౌడ్, సతీష్ తనిఖీల్లో పాల్గొన్నారు.

ధర్పల్లి: మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో శుక్రవారం రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్ అధికారులు సంయుక్తంగా కలిసి తనిఖీలు చేపట్టారు. విత్తన దుకాణంలోని రికార్డులను, నిల్వలను పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. విత్తనాల నిల్వ, ధరలను ఏరోజుకారోజు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తీసుకొని భద్రపరచుకోవాలని పేర్కొన్నారు. ఏఎస్సై రాజేంద్రప్రసాద్, ఏవో రవీందర్, ఏఈవో లావణ్య ఉన్నారు.

రేపు పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక



సమావేశంలో మాట్లాడుతున్న పద్మశాలి సంఘ సభ్యులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఆదివారం జిల్లా పద్మశాలి మహిళా సంఘం, పద్మశాలి ఆత్మీయ సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో పద్మశాలి పరిణయ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, పరిచయ వేదిక చైర్మన్ గుజ్జ రాజేశ్వరి, సేవా సమితి అధ్యక్షుడు రాపెల్లి గురుచరణ్ పేర్కొన్నారు. నగరంలోని కోటగల్లి పద్మశాలి సంఘంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రేపు ఉదయం పది గంటలకు పరిచయ వేదిక కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. పెళ్లి సంబంధాలు అవసరమున్న పద్మశాలీలు తమ అమ్మాయి, అబ్బాయి బయోడాటాతో నేరుగా కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు. సంబంధాలు కుదిరిన పేద పద్మశాలీలకు ఉచితంగా సామూహిక వివాహాలు నిర్వహిస్తామన్నారు. సంఘ ప్రతినిధులు పుల్లం హనుమాండ్లు, అవదూత దశరథం, గుడ్ల భూమేశ్వర్, చింతల గంగాదాస్, గుడ్ల చంద్రబాగ, బింగి మోహన్, బండి నరహరి, లక్కవత్రి దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 93466 45161, 99855 66374, 98666 03879, 98665 57115, 98482 29322, 95732 32778, 98482 25563ను సంప్రదించాలన్నారు.

కొనసాగుతున్న బడిబాట



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని జీపీఎస్ జెండాగల్లీ పాఠశాల పరిధిలోని 300 క్వార్టర్స్‌లో శుక్రవారం బడిబాట కొనసాగింది. ఈసందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం వాసుదేవరావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనిత, హెచ్ఎం రామచందర్ గైక్వాడ్ ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వ బడులపై అవగాహన కల్పించారు. బడిఈడు పిల్లలను ముగ్గురిని గుర్తించి, వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, కవిత, శ్రీనివాస్, శైలజ, అంగన్‌వాడి టీచర్ స్రవంతి ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,400	వెండి (కిలో)	94,000
22 క్యారెట్స్	67,710	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	90
బీరకాయ	40	70	దోసకాయ	25	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	40
బీర్నీసుకాయ	100	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	50	80
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	80
పుదీనా	80	100	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.50, 4.35,7.35,10.30 రక్షణ(తెలుగు)- 1.45
స్క్రీన్-2	రక్షణ(తెలుగు)-10.25 గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)-1.30 7.30 - సత్యభామ(తెలుగు)-4.30 భజేవాయువేగం(తెలుగు)- 10.30
స్క్రీన్-3	లవ్‌మౌళి(తెలుగు)-10.40 బాడ్‌బాయ్స్(తెలుగు)-1.45,7.45 వెపన్(తెలుగు)-4.40 సత్యభామ(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.20, 10.20 ముంజ్య(హిందీ)-1.35 గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి(తెలుగు) -4.20 సత్యభామ(తెలుగు)-7.25
స్క్రీన్-2	బాడ్ బాయ్స్(తెలుగు)-10.30,4.30 మనమే(తెలుగు)- 1.15,7.15 బాడ్ బాయ్స్(ఇంగ్లీష్)- 10.30
స్క్రీన్-3	సత్యభామ(తెలుగు)-11.25 10.40 భజే వాయువేగం (తెలుగు)-2.20 వెపన్(తెలుగు)- 5.15 ముంజ్య(హిందీ)- 7.55
స్క్రీన్ -4	గోల్డ్ నెం.1(తెలుగు)-10.30 లవ్‌మౌళి(తెలుగు)-1.20 గంగం గణేశా(తెలుగు)-4.25 రక్షణ(తెలుగు)-7.30 గ్యాంగ్ ఆఫ్ గోదావరి(తెలుగు)- 10.30
దేవి	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)
నటరాజ్	రక్షణ(తెలుగు)-11.00 6.00 వెపన్(తెలుగు)-2.00 9.00
విజయ్	మనమే (తెలుగు)

క్లుప్తంగా

బీసీజీ టీకా అర్హులను గుర్తించాలి



ఇందల్వాయి: ఇందల్వాయి ఆరోగ్య కేంద్రం పరిధిలో బీసీజీ(టీబీ నిరోధక) టీకాకు అర్హులైన వారిని గుర్తించాలని ఆశ కార్యకర్తలకు వైద్య సిబ్బంది సూచించారు. అర్హులైన వారందరికీ బీసీజీ టీకాలను ఉచితంగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో గురువారం ఆరోగ్యకేంద్రంలో అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సిబ్బంది అన్ని గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ సర్వే చేయాలని, కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. అంతే కాకుండా ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న వైద్య సేవలను ప్రజలకు తెలియజేయాలన్నారు. హెచ్ఈవో శంకర్, అక్బర్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలో గురువారం సూర్య ఆరోగ్య సంస్థ కరపత్రాలను డీఎంహెచ్‌వో తుకారం రాథోడ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఆరోగ్య అవగాహన, ఉచిత వైద్య శిబిరాలను, పేద రోగులకు పోషకాహారాన్ని, పిల్లలకు కంటి-దంత సంరక్షణను సంబంధించి తదితర సేవ కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. సంస్థ చైర్మన్ చేకూరి సూర్య భగవాన్, సీవోవో రాజేంద్ర కుమార్ విక్రమ్, ఏవో చందర్, డీపీవో విశాల రాణి, జిల్లా టీబీ-కోఆర్డినేటర్ రవి, డీపీఎం సుధాకర్, ప్రశాంత్, వినోద్ పాల్గొన్నారు.

నీటి ట్యాంకు తొలగించాలి

మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో ఇబ్బందిగా మారిన మంచి నీటి ట్యాంకును పాఠశాల ఆవరణ నుంచి తొలగించి, వేరే చోట నిర్మించాలని ఏఐఎఫ్‌డీఎస్ జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. పాఠశాలలోని టాయిలెట్స్‌కు ఎదురుగా ట్యాంక్ ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామానికి నీటి సరఫరా అయ్యే ట్యాంకును ప్రభుత్వ స్థలంలోకి మార్చాలన్నారు. సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే చెప్పినట్లు పేర్కొన్నారు. నాయకులు గోపాల్, అనిల్, యశ్వంత్, అరుణ్ ఉన్నారు.

అర్బన్ ఎమ్మెల్యేకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. ఐఎంఏ అధ్యక్షుడు దామోదర్‌రావ్, ప్రధాన కార్యదర్శి కొట్టూర్ శ్రీశైలం, ఉపాధ్యక్షులు విశాల్ ఆకుల, కోశాధికారిగా రాజేంద్ర ప్రసాద్, రాంమోహన్ రావు, చంద్ర శేఖర్ రావు, టి.జీవన్ రారావు, వినోద్ కుమార్ గుప్తా, రవీంద్రనాథ్ సూరి, అనుమల్ల సత్యనారయణ, రాజేష్, నర్సింగ్ హోమ్ అసోసియేషన్ కార్యదర్శి రాజేశ్, భూమారెడ్డి, అయ్యప్ప చంద్రశేఖర్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



మోపాల్: మండలంలోని గుడితండాలో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను ఎంపీడీవో లింగం నాయక్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా పనుల వివరాలు తెలుసుకుని పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పనులు నాణ్యతతో చేయాలని తెలిపారు.

పిల్లలను బడికి పంపించండి

- ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రచారం
- బడిబాట కార్యక్రమం ప్రారంభం



తొర్లికొండ పాఠశాల సమావేశంలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

డిచ్‌పల్లి/సిరికొండ/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ అర్బన్: తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించి వారి భవిష్యత్‌కు బాటలు వేయాలని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కోరారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డిచ్‌పల్లి మండలంలో పాఠశాల స్థాయి సమావేశం నిర్వహించారు. వీవో, ఎస్‌హెచ్‌జీ, ఏఏపీసీ, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. పిల్లలను బడిలో చేర్పించే కార్యాచరణను రూపొందించారు. అనంతరం ఉపాధ్యాయులు గ్రామంలో తిరుగుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పాలని తల్లిదండ్రులను కోరారు. చదువు ప్రాధాన్యతను తెలుపుతూ పిల్లలను బడిలో చేర్పాలంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే నగరంలోని జీపీఎస్ జండాగల్లి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత, సభ్యులు పరమేశ్వర్, అంగన్‌వాడీ టీచర్ స్రవంతి, హెచ్‌ఎంలు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు మంజుల, నరేష్, కవిత, శ్రీనివాస్, శైలజ బడి బయట పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో అమ్మ ఆదర్శ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీతో కలిసి సమావేశం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి సమావేశంలో తీర్మానించారు. చైర్మన్ రమేష్‌గౌడ్, సాయికృష్ణ, హెచ్‌ఎం శ్రీనివాస్, దేవిక, ఉపాధ్యాయులు బాలయ్య ఉన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎంఈవో శ్రీనివాస్ గ్రామస్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. బడి ఈడు పిల్లలు బడిలో చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





కొరట్‌పల్లి గ్రామంలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు.. రావుట్ల గ్రామంలో..



నాగారం జెండాగల్లి పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యత

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి
- బోర్గాం(పి) గ్రామంలో అభివృద్ధి పనుల పరిశీలన

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో రూ.22లక్షలతో చేపడుతున్న అమ్మ ఆదర్శ పనులను గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. అన్ని పనులను క్షుణ్ణంగా పరిశీలించి, పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. 26వేల ప్రభుత్వ బడుల్లో అమ్మ ఆదర్శ పనుల కింద రూ.1100 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారని, ఆ దిశగా పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. మండలానికో తెలంగాణ ఇంటర్నేషనల్ మోడల్ స్కూళ్ల కోసం రూ.1000 కోట్లు బడ్జెట్‌లో విడుదల చేశారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. బడి బయట పిల్లలు లేకుండా అధికారులకు సహకరించాలని, గ్రామాల్లో ప్రతి పిల్లవాడిని పాఠశాలలకు పంపించేలా వీడీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్, మెట్లు నిర్మించేందుకు సహకరిస్తానని హామీనిచ్చారు. పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, నాయకులు బాగారెడ్డి, ఈగ రమేష్‌రెడ్డి, సాయిరెడ్డి, గుత్ప రఘు, సుభాష్, శేఖర్‌రెడ్డి, కొండూర్ రాజు, సుదర్శన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, అనిల్ రెడ్డి, అశోక్, లింగం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ జమున, తదితరులు ఉన్నారు.



బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



బోర్గాం(పి) చౌరస్తాలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్)/నిజామాబాద్‌అర్బన్: ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవాసమితి ఇందూరు జిల్లా అధ్యక్షుడు ముజ్జా లక్ష్మణరావు అన్నారు. నగరశివారులోని బోర్గాం(పి) చౌరస్తాలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దివస్‌ను సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ.. శివాజీ పట్టాభిషేక పర్వదినం చాలా పవిత్రమైందన్నారు. ఆర్ఎస్ఎస్, సేవా సమితి నాయకులు గంగానర్సయ్య, వెంకటేష్, రవికుమార్, నరేంద్ర నాయుడు, గజానంద్, రాజేంద్రప్రసాద్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, విజయ్‌కుమార్, సురేష్, హరీష్, గోపి, భాస్కర్‌రావు, వెంకటేశ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



కాషాయ జెండాను ఎగురవేస్తున్న సమితి సభ్యులు

ఆధ్యాత్మికం

నేటి నుంచి శ్రీ సూక్త సహిత శ్రీలక్ష్మి మహాయజ్ఞం



సుభాష్‌నగర్: నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో శ్రీ సూక్త సహిత శ్రీలక్ష్మీమహాయజ్ఞం నేటి నుంచి ప్రారంభం కానుంది. శృంగేరి శ్రీ శారదా పీఠాధీశ్వరులు భారతితీర్థస్వామి, విధుశేఖర భారతి తీర్థ మహా స్వాముల దివ్యాశీస్సులతో వేద పండితుల సహకారంతో మూడురోజుల పాటు పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు అరుణ్ కుమార్ శర్మ తెలిపారు. భక్తులకు మూడు రోజులు అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేశామన్నారు. అలాగే ప్రముఖులతో ప్రవచనాలు, సంగీతం, సాహిత్యం, కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. 7న యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, శ్రీ సూక్త పారాయణం, 8న శ్రీ సూక్త పారాయణం తర్పణములు, శ్రీ సూక్త యజ్ఞం, శ్రీ చక్రానికి కుంకుమార్చనలు, 9న శ్రీ సూక్త యజ్ఞం సిద్ధిబుద్ధి గణపతి కల్యాణం, పూర్ణహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు.

గాలిదుమారంతో ఇబ్బందులు



నగరంలోని వీక్లీమార్కెట్‌లో గాలిదుమారంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో గురువారం సాయంకాలం గాలిదుమారం భీభత్సం సృష్టించింది. తీవ్రమైన గాలులతో వాహనదారుతోపాటు చిరు వ్యాపారులు, నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని వీక్లీమార్కెట్లో తీవ్రమైన గాలులకు చిరువ్యాపారులు వేసుకున్న టెంట్లు, పరదాలు నేలమట్టం అయ్యాయి. విపరీతంగా ఈదురుగాలులు రావడంతో వాహనాలు వెళ్లలేక వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. ఇంకో పక్క ఉరుములు, మెరుపులతోపాటు మోస్తారు వర్షం కూడా కురిసింది. దాదాపు గంటపాటు నగరంలో గాలిదుమారంతోపాటు వర్షం పడింది. గత వారం రోజులుగా గాలి దుమారం, కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షంతో పాటు మోస్తారు వర్షపాతాలు నమోదు అయ్యాయి. ఒక పక్క ఉదయం తీవ్ర ఎండలు, రాత్రివేళ ఈదురు గాలులతో కుడిన మోస్తారు వర్షంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. నాలుగైదు భారీ వర్షలు పడితే తప్ప వాతావరణం చల్లపడే ఆవకాశలు లేవని వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు.

వామ్మో.. వానరాలు

- గ్రామాల్లో స్వైరవిహారం
- ఇళ్లలోనుంచి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్న వైనం



సిరికొండ మండలంలో ఇళ్లపై సంచరిస్తున్న కోతులు

సిరికొండ: మండలకేంద్రంతోపాలు సుమారు అన్ని గ్రామాల్లోనూ కోతుల బెడద తీవ్రంగా ఉంది. గ్రామాల్లో కోతులు గుంపులుగుంపులుగా సంచరిస్తుండటంతోపాటు గ్రామస్తులపై దాడులు చేస్తున్నాయి. ఇళ్లలోకి వచ్చి తినుబండారాలను, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. వాటిని తరిమితే తిరిగి దాడి చేస్తున్నాయని, కోతుల దాడితో గాయాలపాలవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిరికొండ, తూంపల్లి, కొండాపూర్, గడ్కోల్, కొండూర్, పెద్దవాల్గోట్, మైలారం తదితర గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

ఇబ్బందుల్లో ప్రజలు

గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ కోతులు దర్శనమిస్తున్నాయి. వానరాల బారి నుంచి తప్పించుకోవడానికి పొద్దస్తమానం తలుపులు వేసుకొని ఉండాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఇళ్లపైన పెంకులను తొలగిస్తున్నాయని, నానా హంగామా సృష్టిస్తున్నాయంటున్నారు. ఇంటి ఆవరణలో ఉన్న చెట్లపై పండ్లు, కూరగాయలను వదలడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పంటచేలపై సైతం దాడి చేస్తున్నాయని వాపోతున్నారు. రోడ్లపై వానరాలు మందలుగా సంచరిస్తూ.. దారిన వెళ్లేవారిపై దాడి చేస్తున్నాయి. దీంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పలు గ్రామాల్లో కోతులు దాడి చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి వారానికి ఒకరైన కోతుల దాడిలో గాయపడి చికిత్స కోసం వస్తున్నారు. నిత్యం ఏదో ఒక గ్రామంలో కోతుల దాడి ఘటనలు జరుగుతునే ఉన్నాయి. గతంలో తూంపల్లి, పెద్దవాల్గోట్ వివిధ గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో వేలాది రూపాయలు ఖర్చు చేసి కోతులను బంధించి అడవుల్లో వదిలిపెట్టారు. అయినప్పటికీ కోతుల బెడద తగ్గడం లేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గ్రామాల్లో కోతుల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలపై దాడి చేస్తున్నాయి..



మా గ్రామంలో కోతులు విపరీతంగా ఉన్నాయి. గ్రామంలో ఎక్కడ చూసిన కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మందలుగా సంచరిస్తూ ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలి.

– భీమన్న, తూంపల్లి

ఆహార పదార్థాలను ఎత్తుకెళుతున్నాయి..



గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. కోతులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలోనుంచి ఆహర పదార్థాలను ఎత్తుకెళుతున్నాయి. తరుముతుంటే ఎదురుతిరిగి దాడికి దిగుతున్నాయి. వెంటనే అధికారులు కోతుల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

– సాయారెడ్డి, సిరికొండ

రైతు సమాచారం

అందుబాటులో జీలుగ విత్తనాలు

సిరికొండ: మండలంలోని గడ్కోల్ సొసైటీలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఏవో వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు తమ పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకొని రావాలని తెలిపారు. అరవై శాతం సబ్సిడీపై 30 కిలోల సంచి రూ.1116కు ఇవ్వనున్నట్లు ఏవో తెలిపారు. ఒక సంచి రెండున్నర ఎకరాలకు వస్తుందని ఆయన తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,700	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	67,062		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	90
బీరకాయ	40	70	దోసకాయ	25	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	40
జిర్నిసుకాయ	100	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	50	80
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	80
పుదీనా	80	100	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.50, 4.35,7.35,10.30 రక్షణ(తెలుగు)- 1.45
స్క్రీన్-2	రక్షణ(తెలుగు)-10.25 గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)-1.30 7.30 - సత్యభామ(తెలుగు)-4.30 భజేవాయువేగం(తెలుగు)- 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.20, 10.20 ముంజ్య(హిందీ)-1.35 గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి(తెలుగు) -4.20 సత్యభామ(తెలుగు)-7.25
స్క్రీన్-2	బాడ్ బాయ్స్(తెలుగు)-10.30,4.30 మనమే(తెలుగు)- 1.15,7.15 బాడ్ బాయ్స్(ఇంగ్లీష్)- 10.30
స్క్రీన్-3	సత్యభామ(తెలుగు)-11.25 10.40 భజే వాయువేగం (తెలుగు)-2.20 వెపన్(తెలుగు)- 5.15 ముంజ్య(హిందీ)- 7.55
స్క్రీన్-4	గోల్డ్ నెం.1(తెలుగు)-10.30 లవ్‌మౌళి(తెలుగు)-1.20 గంగం గణేశా(తెలుగు)-4.25 రక్షణ(తెలుగు)-7.30 గ్యాంగ్ ఆఫ్ గోదావరి(తెలుగు)- 10.30
దేవి	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)
నటరాజ్	రక్షణ(తెలుగు)-11.00 6.00 వెపన్(తెలుగు)-2.00 9.00
విజయ్	మనమే (తెలుగు)

సంక్షిప్తం

నగరంలో అన్నదానం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గాజుల్‌పేట్ బోయిగల్లిలో గురువారం అమావాస్య సందర్భంగా శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి, అమావాస్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సంఘ అధ్యక్షులు బెజుగం హనుమాండ్లు గుప్తా మాట్లాడుతూ.. ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యక్షుడు కజ్జపు నరేందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి పడకంటి రాజు గుప్తా, కోశాధికారి ముక్క సాయికిరణ్ గుప్తా, ఉపాధ్యక్షుడు నంగునూరు ప్రకాశం గుప్తా, కమిటీ సభ్యులు రాజేందర్ గుప్తా, మకరంద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన గోర్త రాజేందర్



జక్రాన్‌పల్లి: హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు గోర్త రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 8 స్థానాల్లో విజయం సాధించడంపై ఆయన సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) జిల్లా అధ్యక్షుడు ధర్మేందర్ డిమాండ్ చేశారు. నగరంలోని ఎస్టీయూ భవన్‌లో గురువారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్‌లో ఆగిపోయిన బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూలును వెంటనే విడుదల చేసి ఈనెల చివరివరకూ పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో బదిలీ జరిగి రిలీవ్ కానీ వారిని వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభం అయ్యేవరకు పారిశుధ్య కార్మికులను ప్రతి పాఠశాలలో నియమించాలని కోరారు. పెండింగ్ బిల్స్‌ను క్లియర్ చేయాలని కోరారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



నవీపేట: మండల కేంద్రంలోని ఎరువు లు, విత్తనాల దుకాణాలను మండల స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందం అధికారు లు గురువారం తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని దుకాణ యజమానులను హెచ్చరించారు. క్రయ విక్రయ రికార్డులను తనిఖీ చేశారు. ఈ బృందంలో తహసీల్దార్ నారాయణ, ఎస్సై యాదగిరిగౌడ్, ఏవో సురేష్‌గౌడ్‌లు ఉన్నారు.